
18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 4 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

# డబ్బు జబ్బు
# ప్రభుత్వ ఉపాధ్యాయులా... ధన వ్యామోహులా...



- తరగతి గదులకు పంగనామాలు పెట్టి.. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో బోధన..
- విధులు ఒక జిల్లాలో.. కోచింగ్ మరో జిల్లాలో..
- యూట్యూబ్ ఛానళ్ల ద్వారా అక్రమార్జన..
- సివిల్ కండక్ట్ కోడ్ అతిక్రమిస్తున్నా చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని కొందరు ఉపాధ్యాయులకు డబ్బు జబ్బు చేసింది. అసలు వీరు ప్రభుత్వ ఉపాధ్యాయులా లేక ధన వ్యామోహులా అన్న అనుమానం కలగక మానదు. ఔను.. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులకు పంగనామాలు పెట్టి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో కొందరు ఉపాధ్యాయులు బోధన వెలగబెడుతున్నారు. మరికొందరు ఏకంగా యూట్యూబ్ ఛానల్ లను ఏర్పాటు చేసుకొని, అక్రమార్జనకు పాల్పడుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వ ఉద్యోగులు బయట ట్యూషన్ కూడా చెప్పకూడదు అన్నది నిబంధన. సివిల్ కండక్ట్ కోడ్‌లో ఈ విషయం స్పష్టంగా చెప్పబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు విద్య నేర్పించకుండా ప్రభుత్వ జీతం తీసు కుంటూ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో తరిస్తున్న వారి పట్ల జిల్లా విద్యా శాఖ అధికారులు చోద్యం చూడడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే విధులు ఒక జిల్లాలో నిర్వహిస్తుంటే.. మరో జిల్లా ప్రైవేట్ కోచింగ్ సెంటర్లో విద్యాబోధన సాగిస్తున్నారు. అలా ప్రైవేట్ సేవలో తరిస్తున్న ఉపాధ్యాయుల వివరాలను సాక్షాదారాలతో మేజర్‌న్యూస్ పాఠకుల ముందు ఉంచబోతోంది.



# వసతి గృహాల్లో వసతులేవీ...?



వివరాలు 2లో

- సమస్యల్లో ఉమ్మడి జిల్లా గురుకుల, సంక్షేమ వసతి గృహాలు
- వసతి గృహాల విద్యార్థులకు అందని నాణ్యమైన సౌకర్యాలు
- వసతి గృహాల్లో చేరడానికి వెనుకంజ వేస్తున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం



## ఏఈల నియామకాలను చేపట్టాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్ల నియామకాలను చేపట్టాలని ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి ఓఎస్‌డి సాంబశివరావు తిరుపతికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం ఆయనను



ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ అధ్యక్షులు ఉయ్యాల రమేష్ బాబు, కార్యదర్శి, పుల్లా బాలాజీలు మాట్లాడుతూ గత పేరివిజన్ లో ఇంజనీర్లకు అన్యాయం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో జరిగే పేరివిజన్‌లలో ఈ తరహా అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇంజనీర్ల కోసం ప్రత్యేక పిఆర్ సిని అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఏఈల నియామకాలను చేపట్టకపోవడంతో ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ఇంజనీర్ల కొరత తీవ్రంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఇంజనీర్ల పదోన్నతుల్లో జాప్యాన్ని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) పి.అయుబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రవికుమార్, అసోసియేషన్ నాయకులు కే.జయప్రకాష్, డి.భాస్కర్ నాయుడు, కే.స్వాతి, కే.ముని ప్రసాద్, టి.వెంకట లక్ష్మి, జి. రమేష్, సి.బాలాజీ, రవి పాల్గొన్నారు.

## మురళి వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నాయకులు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిల్లకూరు



మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి మేరిగా మురళీధర్ వ్యాఖ్యలను ఖండించారు. గూడూరులో జరిగిన దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పై విలేకరుల సమావేశం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి ఘాటుగా విమర్శించారు. షాడో ఎమ్మెల్యే అని మాట్లాడావు, అదే షాడో ఎమ్మెల్యే గతంలో నీ వెనక తిరుగలేదా, నీకు ముడుపులు మోయలేదా, నిన్ను నెత్తిన పెట్టుకోలేదా అని ఉచ్చురు వెంకటేశ్వర్లు రెడ్డి ప్రశ్నించారు.అదేవిధంగా రాపూరులో ఉండే నువ్వు ఇక్కడకు వచ్చి, తెలుగుదేశం పార్టీని, ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను, స్థానిక నాయకులని విమర్శించే ప్రయత్నం చేస్తే సహించేది లేదు,ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పక్కా లోకల్,ఎప్పటికీ లోకలే,అన్యాయాలు,అక్రమాలు జరిగిపోతున్నాయని నువ్వు మాట్లాడుతుంటే నవ్వొస్తుంది.ఆ అన్యాయాలు,అక్రమాలు చూడలేకనే మీ వైసీపీ పార్టీని చిత్తు,చిత్తుగా ఓడించి ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని హుందాగా రాజకీయాలు చేస్తే మంచిదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, మండల పార్టీ కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షులు పచ్చ వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నందకుమార్, వినయ్‌కుమార్ రెడ్డి,మేకల కుమార్, చిట్టేటి శ్రీనివాసులు, సతీష్ యాదవ్, మెగనూరు వెంకటకృష్ణయ్య, మూగ శంకరయ్య, చంద్రయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నెలటూరు సుప్రజ, నియోజకవర్గ కార్యదర్శి శైలజ పాల్గొన్నారు.

## ఇంట్లో నగదు, బంగారం అపహరణ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం,కెనమాకులపల్లి పంచాయతీ బడుగుమాకులపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కాలెమ్మ ఇంట్లో మంగళవారం దొంగతనం జరిగింది. బాధితులు అందించిన వివరాల మేరకు సోమవారం ఉదయం ఇంటికి తాళాలు వేసుకుని తమిళనాడులోని బంధువుల ఇంటికి తమ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళారు,తిరిగి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయానికి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపు తెరిచి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి అందులోని నగదు,బంగారం మరియు వెండి వస్తువులను దొంగతనానికి గురైందని తెలుసుకుని రాళ్ళబూదుగూరు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్ బాధితుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితమే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రజలను గృహాలకు దుకాణాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,అలాంటి స్తోమత లేని వారు బయట ఊర్లకు వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్ నందు తెలిపితే అలాంటి గృహాలకు సీసీ కెమెరాను అమర్చి పర్యవేక్షిస్తామని ప్రజలు కోరామని తెలిపారు.



ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రజలు కూడా పోలీసులకు న వా క రిం చా ల ని ప్రజలను కోరారు. అనంతరం బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వసతి గృహాల్లో వసతులేవి..?

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్రాన్ని విద్యారంగంలో కనివిని ఎరుగని రీతిలో ముందుకు తీసుకొని వెళ్తామని చెబుతున్న ప్రభుత్వ మాటలకు ప్రస్తుతం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలకు పొంతన లేకుండా పోతోంది. పేద ,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అందుకోసం సంక్షేమ ,గురుకుల వసతి గృహాలను ఏర్పాటు చేశామని అవసరమైతే మరికొన్ని ఏర్పాటు చేసి విద్యను అందిస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీ కేవలం హామీలకే పరిమితమైంది... ఆ ప్రభుత్వం అధికారం కోల్పోయి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు నెలలు పైగా అవుతున్న గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ, గురుకుల గృహాలు ఏ విధంగా ఉన్నాయో అదే రీతిలో ఉండడంతో ఇలాంటి వసతి గృహాల్లో ఉండి చదవలేక పోతున్నారు. ఉమ్మడి జిల్లాలో వేలాది సంఖ్యలో విద్యార్థులు వసతి గృహాల్లో ఉండి చదువుతున్న విద్యార్థులు తమకు తామే స్వచ్ఛందంగా వసతి గృహాల నుండి సొంత నివాసాలకు వెళ్ళిపోతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఏపీ రెసిడెన్షియల్ గురుకుల వసతి గృహాలు 5, ఏపీ ట్రైబల్ గురుకుల వసతి గృహాలు 20 అలాగే ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ గురుకులాలు 17 దీంతో పాటు ఏపీ బీసీ రెసిడెన్షియల్ గురుకులాలు 12 ఉన్నాయి. వీటిలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గత ప్రభుత్వ పాలనలో ఎలాంటి మెరుగైన వసతి సౌకర్యాలు లేకపోవడమే కాకుండా ఈ వసతి గృహాలు అన్నీ కూడా అస్తవ్యస్తంగా ఉండడం, వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం అందకపోవడం కారణం చేత వసతి గృహాలలో విద్యార్థులు ఉండలేక పోయారు. అలాగే ప్రభుత్వం ఈ ఉమ్మడి జిల్లాలో ఇన్ని వసతి గృహాలను నడిపిస్తున్న ప్రభుత్వ మారిన ఈ ప్రభుత్వంలో కూడా విద్యార్థులు వసతి గృహాల్లో ఉండి చదివేందుకు విముఖత చూపిస్తున్నారు... కారణం విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గలుస్తున్న వసతి గృహాల్లో ఉండి విద్యను కొనసాగించేందుకు సరైన మౌలిక వసతులు లేకపోవడం తో పాటు ప్రస్తుతం ఉన్నవారికి నాణ్యమైన ఆహారాలు అందకపోవడం.. కమిషన్లకు కక్కుర్తి పడి కొంతమంది సంక్షేమ వసతి గురుకుల సిబ్బంది విద్యార్థులకు నాశిరక భోజనాలు అందిస్తున్నట్లు తెలియడంతో వసతి గృహాల్లో విద్యార్థులు ఉండేందుకు ముందుకు రావడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఎక్కడగాని ఏ వసతి గృహాల్లో గాని మౌలిక



వసతుల కల్పనలో వారికి అందే ఆహార విషయంలో ఎలాంటి అసౌకర్యం ఉండకూడదని అలా ఉంటే చర్యలు తప్పవని చెప్పిన అధికారుల్లో మాత్రం ముఖ్యమంత్రి చెబుతున్న మాటలను నెరవేర్చేందుకు సిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని కేటగిరీలకు సంబంధించి 54 వసతి గృహాలు ఉండగా అందులో సుమారు 15వేలకు మంది పైగా ఉండి విద్యను అభ్యసించేవారు. అయితే ప్రస్తుతం ఆ 15000 పైగా ఉన్న సంఖ్య కేవలం 6వేల లోపు మాత్రమే ఉండడం బట్టి చూస్తే వసతి గృహాలలో సౌకర్యాలు ఏ విధంగా ఉంటున్నాయో అర్థమవుతుంది. సంక్షేమ వసతి గృహాలలో గురుకులాలలో మౌలిక వసతులు నేటికీ అంతంత మాత్రంగానే ఉండడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది అన్న విషయం జిల్లా అధికార యంత్రానికి తెలిసిన దానిపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించక పోవడంతో వసతి గృహాలు పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది..ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేయవలసిన అధికారులు వసతి గృహాల అభివృద్ధిలో ఆ గృహాలలో మౌలిక వసతులు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడంలో విఫలం అవుతుండడం వెనక ప్రధాన కారణం గత ప్రభుత్వంలో పని చేసిన సిబ్బంది ప్రస్తుతానికి అక్కడ కొనసాగుతూ ఉండడం వారిలో కొంతమంది సంక్షేమ వసతి గృహ అధికారులు నేటికీ అవక తవకులకు పాల్పడుతుండడంతో వసతి గృహాల్లో విద్యార్థులు చేరడానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది..... ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సంక్షేమ గురుకుల వసతి గృహాలలో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించగలిగితే ఈ వసతి గృహాలకు పూర్వ వైభవం వచ్చే అవకాశం ఎంతైనా ఉంది.

## గణేష్ చతుర్థి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** గణేష్ చతుర్థి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని పెళ్లకూరు మండల ఎస్సై కె.శ్రీకాంత్ మండల ప్రజలకు సూచించారు. పెళ్లకూరు ఎస్ఐ కె.శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ పెద్ద శబ్దాలతో లౌడ్‌స్పీకర్లను వినియోగించకూడదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని హెచ్‌టిటిపిఎస్ గణేష్ ఉత్సవ్.నెట్‌కు "కు హాయ్ అని టైప్ చేసిన తరు వాత ఒక లింక్ వస్తుందని ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఓటీపీ వస్తుందన్నారు.ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ పూర్తిచేసి సబ్‌మిట్ చేయాలన్నారు.



అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగిల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు. మండల వ్యాప్తంగా పోలీస్ యాక్టు అమలులో ఉందని, ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ 32 పోలీస్ యాక్టు ప్రకారం కాని లేదా బీఎన్ఎస్ సెక్షన్ 223 ప్రకారం ఆరు నెలల శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా లేదా రెండూ విధించబడతాయన్నారు. నిర్వాహకులు ముందుగా పోలీసు అనుమతి తీసు కోవాలన్నారు. రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియోగించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబంధించిన రూటు మ్యాప్‌ను ముందే తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి పూర్తి వివరాలను పోలీస్ స్టేషనుకు అందజేయాలన్నారు. పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో వేడుకలు చేసుకునే వారు తప్పనిసరిగా ఆయా విభాగపు అధికారులు, సంస్థల యజమానుల అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, మార్గం, నిమజ్జనానికి వినియోగించే వాహనం వివరాలను విధిగా తెలియజేయాల న్నారు.నిమజ్జనానికి మంచి కండీషన్‌లో ఉండే వాహనం, అనుభవం కలిగిన డ్రైవరును ఉపయోగించాలన్నారు. ఆయా విగ్రహ మండపాల వద్ద నిరం తరం కాపలా, తాత్కాలిక సీసీ కెమెరాలు వంటివి కమిటీలు సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాలు, విగ్రహాలు రోడ్డుపై ఉండ రాదని, బ్యానర్లు/ఫ్లెక్సీలతో ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఊరేగింపు సమయంలో పోలీస్ అనుమతి లేకుండా వేషధారణలు, డీజే వంటివి నిషేధమన్నారు. అనుచిత, అసభ్య ప్రదర్శ నలు లేకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు.

## శ్రీవారి సేవలో తమిళనాడు మాజీ సీఎం పళని స్వామి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం శ్రీవారి అలంకరణ సేవ తోమాల సేవలో కుటుంబసభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురి ఎంపిక





**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందజేసే అవార్డులకు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఓజిలి మండలం నుంచి ముగ్గురు ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారిణి శైలజా, మండల విద్యాశాఖ అధికారి-2 చంద్రశేఖర్ తెలిపారు. ఓజిలి అరుంధతివాడ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తోళ్ళ నారాయణ, ఎన్ఎస్ఆర్ గిరిజన కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు సిద్దు శంకరయ్య, వాకాటి వారి కండ్రిగ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పి.శంకరయ్యలు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. మండల విద్యాశాఖాధికారులు శైలజా, చంద్రశేఖర్ మండల ఉత్తమ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డెంగీపై రివ్యూమీటింగ్

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని తుంబుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోహిత్ చంగల్‌రాయల్ ఆధ్వర్యంలో ఈరోజు డెంగీపై రివ్యూ మీటింగ్ జరిగింది. ప్రతి ఒక్కరిని డెంగీ కేసులు పెరగకుండా తగినటువంటి చర్యలు దోమల నివారణ కార్యక్రమం చేపట్టాలని అందులో భాగంగా దోమను ఎలా అరికట్టాలనే విధానాలపై చర్చించారు. యాంటీలార్వా ఆపరేషన్ ద్వారా లార్వాలను నిషేధించుట, ఫాగింగ్ పైరిత్రం అను క్రిమిసంహారిక మందులను ఇంటి లోపల కొట్టడం ద్వారా దోమలు చనిపోయి డెంగ్యూ రావడానికి ఆస్కారం ఉండదని చెప్పారు. కార్యక్రమాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి సచివాలయం ఏఎన్ఎం, ఆశాలకు సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ దోమలను నియంత్రించే విధానాలను అవగాహన చేశారు. ఈ యొక్క నెలలో ప్రతి సెంటర్‌లో జీరో కేసు రావాలని దానికి మెడికల్ ఆఫీసర్ చెప్పిన విధంగా ఫాలో అయితే కచ్చితంగా జీరో కేసు వస్తుందని చెప్పి చెప్పడం జరిగింది అంతేకాకుండా ఎంఆర్ కేసుల టార్గెట్లు విషయంలో వాక్సినేషన్‌పై సక్రమంగా వ్యాక్సినేషన్ జరపాలని గర్భవతులకు ఇచ్చేటువంటి సేవలను కచ్చితంగా అందించాలని ప్రతి ఒక్కరిని మోనిటర్ చేయాలని క్లోరినేషన్ ప్రతి ట్యాంకును ప్రతి పంచాయతీలో సెక్రటరీ ద్వారా ఏఎన్ఎం చేయించాలని చెప్పారు. వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో రమేష్, సూపర్వైజర్ అమ్ముదా, సూపర్వైజర్ రమాదేవి, సూపర్వైజర్ హరికృష్ణ సూపర్వైజర్. డిపిఎమ్ఓ మనీ, లెప్రసీ, క్షయ వ్యాధులపై అవగాహన కల్పించారు.



## అనుప్పల్లిలో జన సైనికుడికి ఘన నివాళి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అనుప్పల్లిలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో సోమవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన గోపి మృతదేహానికి మంగళవారం అనుప్పల్లిలో జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దేవర మనోహర్, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకిపాటి సుభాషిని, టిడిపి జిల్లా కార్యదర్శి జెడి జగన్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ హరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# 66 ఏళ్ల వృద్ధుడికి లెడ్ రహిత పేస్ మేకర్ అమరిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** లోహపు భాగంలో తరచుగా ఇన్ఫెక్షన్లుతో ఇబ్బంది ఇబ్బంది పడుతున్న తిరుపతికి చెందిన 66 ఏళ్ల వయస్సుగల వృద్ధుడికి బెంగళూరు బన్నేరుఘట్ట రోడ్డులోని ఫోర్టిస్ హాస్పిటల్ కార్డియాలజీ కన్సల్టెంటు డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ మార్గదర్శకత్వంలో వైద్యబృందం సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి లెడ్ రహిత పేస్ మేకర్ అమరిక విజయవంతంగా చేశారు. ఆయన మాట్లాడుతూ రోగి శ్రీనాయుడు తిరుపతిలోని వివిధ హాస్పిటల్స్‌ను సంప్రదించారు. అనేకమంది డాక్టర్ల పరిశీలించిన ఆయన ఆరోగ్యం పరిస్థితి రోజురోజుకి దయనీయంగా మారింది. దీంతో రోగి బన్నేరుఘట్ట రోడ్డులోని ఫోర్టిస్ హాస్పిటల్ ను సంప్రదించారు. శ్రీనాయుడుకు సమగ్రమైన ఆరోగ్యపరీక్షలు నిర్వహించి పేస్‌మేకర్‌లోని లోహభాగాల వలన లోహపు అలర్జీలు ఉన్నాయని వైద్యులు గ్రహించారు. తరచుగా ఇన్ఫెక్షన్లు రావడం, సమస్యలన్నీ కూడా ఆ లోహపు అలర్జీల వల్లనే అని నిర్ధరించారు. నాయుడు పరిస్థితి తీవ్రతను గుర్తించిన డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, వైద్య బృందం ఇన్ఫెక్షన్ కారకం అవుతున్న పేస్ మేకర్‌ను తొలగించి, లెడ్‌రహిత పేస్‌మేకర్‌ను అమర్చాలని నిర్ణయించారు. ఈ మేరకు నిర్వహించిన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్యులు వెల్లడించారు. నేరుగా గుండె భాగంలోనే ఈ పరికరాన్ని అమర్చడం ద్వారా భవిష్యత్తులో ఏర్పడగల సమస్యలు కూడా కనిష్టానికి తగ్గించినట్టు పేర్కొన్నారు. దీనివలన శ్రీనాయుడుకు మరింత స్థిరమైన సౌకర్యవంతమైన పరిష్కారం ఏర్పడిందన్నారు. ఆయన పూర్తిగా కోలుకున్నారని, మెరుగుపడిన గుండె ఆరోగ్యంతో తన దైనందిన జీవితాన్ని ఆనందిస్తున్నారన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంపై ఆరోపణలు అవాస్తవం!

### చర్చి ఆస్తిని కాజేసేందుకే టీచర్ మావిళ్ళయ్య ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం

### స్పష్టం చేసిన రాయపేడు గ్రామస్తులు




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, కెవిబిపురం మండలం, రాయపాడు గ్రామంలో 1962 నుండి సౌత్ రూథర్ సంఘంకు చెందిన 20 సెంట్లు చర్చి ఆలయాన్ని సత్యవేడు శాసన సభ్యుడు కోనేటి ఆదిమూలం అనుచరులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు సోమవారం ఇదే తిరుపతి ప్రెస్‌క్లబ్లో ఆరోపణలు చేసిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు మావిళ్ళయ్య కుటుంబ సభ్యులతో కలిసి చేసిన ఆరోపణలు అవాస్తవాలని రాయపేడు గ్రామస్తులు ఎంపీపీ సుబ్రమణ్యం (మావిళ్లయ్య సోదరులు) బంధువులు శివలింగ, అశోక్,ఏలు మలై, జనసేన నాయకుడు సురేష్ రెడ్డి, చర్చి పాస్టర్ చటర్జీలతో కలిసి డాక్టర్ రమేష్ స్పష్టం చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్లో మంగళవారం మీడియా ముందు మావిళ్ళయ్య చేసిన ఆరోపణలలో వాస్తవాలు లేవన్నారు. చర్చి స్థల వివాదం కోర్టులో జరుగుతున్నదని, ఏదన్నా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని స్పష్టం చేశారు.

## కార్యకర్తలకు అండగా జనసేన : ఆరణి మదన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పార్టీ కార్యకర్తలకు జనసేన అండగా నిలుస్తుందని ఆ పార్టీ నాయకులు ఆరణి మదన్ స్పష్టం చేశారు. సోమవారం జరిగిన ఘటనలో అనుప్పల్లికి చెందిన జన సైనికుడు గోపి తల్లితండ్రులకు జేఎంసి ట్రస్ట్ నుంచి లక్ష రూపాయల చెక్‌ను అందించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలకు ఫ్లెక్సీలు కడుతుండగా విద్యుత్ షాక్‌కు గురై గోపి మృతి చెందగా మధు అనే యువకుడికి గాయాలయ్యాయి. కాగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు రుయా ఆస్పత్రిలో బాధితులను పరామర్శించి గోపి కుటుంబానికి వ్యక్తిగతంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు. దీనికి అనుగుణంగా ఆరణి మదన్ గోపి అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం గోపి తల్లి రాజేశ్వరి, తండ్రి దామోదరంలకు లక్ష రూపాయల చెక్ అందించారు. అన్నివిధాలా అండగా ఉంటామని గోపి తల్లితండ్రులకు ఆరణి మదన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన చంద్రగిరి ఇంచార్జ్ దేవర మనోహర్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, శ్రావణ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం మారినా.. అంగన్వాడీల కష్టాలు తీరలేదు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడంలో తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందని, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సుబ్బరావమ్మ ఆరోపించారు. సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.వాణిశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో అంగన్వాడీలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొన్నారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టిన షరతులన్నింటిని యధాతధంగా అమలు చేస్తూ అంగన్వాడీల సమస్యలు పెరగడానికి కారకులయ్యారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనా కాలంలో 42రోజులు పాటు అలుపెరగని సమ్మె చేపట్టిన అంగన్వాడీలకు వేతనాలు పెంచే విషయంలో నూతన ప్రభుత్వ వైఖరి ఇప్పటి వరకు వెల్లడించకపోవడం ఏ రకంగా సమంజసమన్నారు. తాము ఉద్యమంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లు పలుమార్లు తమకు మద్దతు ప్రకటించారని, తమ కోర్కెలు న్యాయమైనవని చెప్పారని, అధికారంలోకి వచ్చి నెలలు కావస్తున్నా కనీసం మాట మాత్రంగానైనా తమతో చర్చించడానికి పూనుకోలేదన్నారు. విజయవాడలో నిర్వహించే సదస్సులో భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ప్రసాదరావు, జిల్లా ప్రధానకార్యదర్శి వాణిశ్రీ, అధ్యక్షురాలు పద్మలీల, నాగరాజమ్మ, ధనమ్మ, రాజేశ్వరి స్వరూప రాణి, మంజుల, ప్రభావతి, శ్యామల, ఇంద్రాణి, ముని కుమారి, రేవతి, సౌజన్య పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **SAPARAM KRISHNAMURTHY**, (Old Name) R/o, 8-223, "Court Ramachari Street, Near Nehru Bazar, Madanapalle, Annamayya DT AP. "Have Changed My sur as **SAPURAM KRISHNA MURTHY**" (New name), S/o SAPURAM RAMALINGAIAH SETTY.

**CHANGE OF NAME**

I, **SAPARAM PRASANNALAKSHMI**, (Old Name) R/o, 8-223, "Court Ramachari Street,Near Nehru Bazar, Madanapalle, Annamayya DT AP. Have Changed My Name and sur As "**SAPURAM PRASANNA LAKSHMI DEVI**" (New Name), W/o SAPURAM KRISHNA MURTHY.

**CHANGE OF NAME**

I, **SAPARAM KETANSAI**, (Old Name) R/o, 8-223, "Court Ramachari Street, Near Nehru Bazar, Madanapalle, Annamayya "DT AP.Have Changed My Sur as **SAPURAM KETAN SAI** (New Name), S/O SAPURAM KRISHNA MURTHY.

# హస్తకళ ప్రదర్శన ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల హోమ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సాంప్రదాయ హస్తకళలో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణమ్మ విచ్చేసి ఘనంగా హస్తకళ ప్రదర్శనను ఆరంభించారు. ఈ హస్తకళ ప్రదర్శనకు విద్యార్థినులు సంప్రదాయ కళలైన ఫ్యాబ్రిక్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, క్లే వర్క్, పేస్టల్ ఆర్ట్, డైయింగ్, లిప్పాన్ ఆర్ట్, టాన్ జోర్ పెయింటింగ్, కలంకారి పెయింటింగ్ వంటివి ఆధునిక పద్ధతిలో ఫెవిక్రిల్ రంగులను ఉపయోగించి వివిధ రకాల వస్తువుల్ని తయారు చేశారు. ఈ ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ సందర్శించి విద్యార్థినులందరూ అద్భుతంగా హస్తకళలను తయారు చేశారని కొనియాడారు. విద్యార్థినులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి, వారికి కళల పట్ల అవగాహన కల్పించి, వస్తువుల్ని తయారు చేయడానికి ప్రోత్సహించిన అధ్యాపకుల్ని అభినందించారు. విద్యార్థినులందరూ బాగా కృషిచేసి హస్తకళా నైపుణ్యాభివృద్ధిని సాధించాలన్నారు. విద్యార్థినులు తయారు చేసిన వస్తువులను సేల్స్‌కు పెడితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి లక్ష్మి, వార్డెన్ హేమలత, అటానమస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె ఉమారాణి, డిప్యూటీ వార్డెన్ సాయికుమారి, హోమ్ సైన్స్ విభాగపు అధ్యాపకులు డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ నాగమణి, డాక్టర్ చెంచులక్ష్మి, డాక్టర్ వాణి ప్రశాంతి, డాక్టర్ ఉమారాణి, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై దృష్టి సారించండి : ఎంపీ దగ్గుమళ్ళ

## - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి
## - వైద్యాధికారులకు సూచించిన ఎంపీ



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వర్షాల నేపథ్యంలో ప్రజారోగ్యం పై దృష్టి సారించాలని, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యాధికారులకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు . మరీ ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. ప్రకృతి విపత్తు వరదల రూపంలో విరుచుకుపడి విలయం సృష్టిస్తున్న నేపథ్యంలో ఆయన మంగళవారం స్పందించారు. కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, దీని పై అధికారులు అప్రమత్తం కావలసిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటి నిల్వలు దోమలకు ఆవాసంగా మారే ప్రమాదం ఉందని, వీటిని అరికట్టడానికి కావలసిన నివారణ చర్యలు చేపట్టాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సూచించారు. అంతేకాకుండా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించే దిశగా అధికారులు ముందుకు సాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మరీ ముఖ్యంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు చక్కగాపనిచేయాలని ,వైద్యాధికారులు తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ప్రజలు కూడా ప్రమాదకర వ్యాధుల నుంచి తమను కాపాడుకునేందుకు, ఆరోగ్య సూత్రాలను పాటించాలని దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు ప్రజలకు తెలియజేశారు. ఏపీ సీఎం చంద్రబాబు కృషిని కొనియాడిన చిత్తూరు ఎంపీ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో కురిసిన భారీ వర్షాలు, బెజవాడను నీట మునిగేలా చేసాయని, అయితే అపార అనుభవం కలిగిన, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వరద ముంపు నుంచి విజయవాడను బయట పడేసేందుకు తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కృషిని కొనియాడారు. అదే సమయంలో వరద బాధితులను అన్ని రకాల ఆదుకునేందుకు చేపట్టిన సహాయక చర్యలు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. వరద ముప్పు చిక్కుకున్న బాధితులను గుర్తించి, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ఇప్పుడు విజయవాడలో నెలకొన్న పరిస్థితులను బట్టి చూస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం రాష్ట్రానికి ఎంత అవసరమో తెలియ వచ్చిందన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధే ఎమ్మెల్యే బొజ్జల లక్ష్యం

## - బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ బీజేపీ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు గడవక ముందే శ్రీకాళహస్తి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవినీతికి, అక్రమాలకు, ల్యాండ్, మైన్స్ దోపిడీలకు అడ్డుకట్ట వేస్తూ మచ్చలేని, అభివృద్ధి కరమైనా ప్రజాపాలన అందిస్తున్నారని తెలియజేశారు. అందుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరా స్వామీ ఆలయంలో గత పాలకులు వలన అస్తవ్యస్తమైన ఆలయాన్ని సూక్ష్మంగా ప్రక్షాళన చేయడం, భూదందాలు, ఇసుక దోపిడీలను పూర్తిగా అరికట్టడం. గత పాలకుల దోపిడీలకు గురైన వైసీపీ పెద్దల బాధితులకు న్యాయం చేయడంలో భరోసా ఇచ్చి వారికి బాసటగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడుతున్నారని కోలా ఆనంద్ విలేఖర్ల సమావేశంలో అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తిని అన్ని విధాలుగా అభివృద్ధికి ఎన్డీయే నేతలుగా సుధీర్ రెడ్డి, నేను కోలా ఆనంద్ కృషి చేస్తున్నామని అందులో భాగంగా పట్టణ దాహార్తి తీర్చడానికి పట్టణ అమృత పథకం ద్వారా 24 కోట్లు రూపాయలతో టెండర్లు పిలిచారన్నారు. 115 కోట్లు రూపాయలతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టూరిజం డెవలప్మెంట్ కోసం కేంద్ర మంత్రితో కలసి మంజూరు చేయిపించిన ఘనత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికే దక్కుందని కోలా ఆనంద్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ వారు కుటుంబ పాలన, భూదందాలు, ఇసుక దోపిడీలు చేసే వారని కోలా ఆనంద్ ఎద్దేవా చేశారు. కానీ ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కోలా ఆనంద్ ఈ సందర్భంగా తెలిపారు. అందులకు నియోజకవర్గ ప్రజలు, మీడియా ప్రతినిధులు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కలసి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మన శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం సహకరించాలని కోలా ఆనంద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ జిల్లా ఆనంద్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఓబీసీమోర్చ రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జివి అమర్నాథ్, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, కందాటి మునిరాజ, ముప్పల కుమార్ నాయుడు, మన్నసముద్రం చెంగల్రాయులు రెడ్డి, భరత్ కుమార్ నాయుడు, చొక్కని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సూర బిందు కుమార్, కృష్ణా రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, సింగమాల కుమార్, టి. చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాడో పరిపాలన చేసింది వైకాపా ప్రభుత్వమే

**వాకాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో షాడో పరిపాలనల చేసింది వై కా పా ప్రభుత్వమేనని టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి విమర్శించారు. వాకాడులోని ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లో మంగళవారం వాకాడు మండల టిడిపి కమిటీ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మధురెడ్డి మీడియాతో మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పట్ల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ అంచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు పాడో ఎమ్మెల్యే అని అనడం కరెక్ట్ కాదన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను విమర్శించే హక్కు మీరు మురళీధరకు లేదన్నారు. మేరిగ మురళి హద్దు మీరి మాట్లాడుతున్నారని విమర్శించారు. పాశం సునీల్ కుమార్ స్థానికుడన్నారు. నువ్వు ఎక్కడి నుంచో వచ్చి షాడో ఎమ్మెల్యే అని అంటావా బుద్ధి ఉండి మాటలు మాట్లాడుతున్నావా అంటూ మేరిగ మురళీధరును టిడిపి నాయకులు హెచ్చరించారు. అనవసరమైన మాటలు మాట్లాడుతే ఊరుకోమని హెచ్చరించారు, వైసీపీ పార్టీలో గూడూరు శాసనసభ్యులుగా పోటీ చేసి ఓడిపోయిన కనీసం జ్ఞానం కూడా లేకుండా పోవడం విడ్డురం మన్నారు, ప్రజలు నిన్ను చీకొట్టి ఓడించడం జరిగిందన్నారు ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ నీవు జీవితంలో ఎమ్మెల్యేగా గెలవలేవని చాలెంజ్ విసురుతున్నామన్నారు. మీ పార్టీ తుంగలో కలిసిపోయిందని గుర్తు చేసుకో అని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఒక్కడే అని పక్కా జెంటిల్మెన్ అని నువ్వు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, తుమ్మల మోహన్ నాయుడు, గంగాధర్ రెడ్డి, కుంచం దయాకర్, తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి, బుజ్జేంద్రరావు, అరుణ్ కుమార్, తీపలపూడి రమణయ్య తదితరులు ఉన్నారు.



# వెదురుకుప్పంలో భారీ వర్షం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సుమారు గంటపాటు పడడంతో జనజీవనం స్తంభించిపోయింది. ఉరుములు, మెరుపుల కారణంగా మండలంలో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. వర్షపు తాకిటికి రోడ్లు జలమయమయ్యాయి. గంటపాటు ఏకధాటిగా వర్షం కురవడంతో ఉక్కపోతను భరిస్తున్న ప్రజలకు ఉపశమనం లభించింది.



# నేడు ఎస్వీయులో పుస్తక పరిచయ సభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ, రాజ్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో "యద్దనపూడి సులోచనారాణి సాహిత్య వివేచన " పుస్తక పరిచయ సభను నిర్వహిస్తున్నట్లు సభ నిర్వాహకులు ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు, రచయిత్రి మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, రిజిస్ట్రార్ ఆచార్య యం భూపతి నాయుడు, ప్రధాన వక్తలుగా డాక్టర్ ఆర్ ఎం ఉమామహేశ్వరరావు, ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ సభ అధ్యక్షులుగా ఆకాశవాణి పూర్వ సంచాలకులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, విద్యార్థులు, పరిశోధకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రామచంద్రపురంలో ఓటర్ వెరిఫికేషన్ తనిఖీలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలో నడవలూరు, నెల్లూరు హరిజనవాడ గ్రామాలలో ఇంటింటా ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని మంగళవారం రామచంద్రపురం మండల తాసిల్దార్ వెంకట రమణ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల పరిశీలనను నిష్పక్షపాతంగా చేపట్టాలని వి ఎల్ ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వి, లక్ష్మీనారాయణ, వీఆర్వో వర్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వే పక్కాగా చేయాలి : ఎన్.మౌర్య

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఓట్ల మార్పులు, చేర్పులు, తొలగింపు కోసం నిర్వహించే ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల సర్వే నిర్వహణపై మంగళవారం కచ్చపి ఆడిటోరియం నందు సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లతో తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ జాబితా కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి సంవత్సరం ఈ సమ్మరీ రివిషన్ నిర్వహిస్తామని అన్నారు. ఓటర్ల ఇంటింటి సర్వేకు 18రోజులు సమయం ఉందన్నారు. మీరందరూ సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి ఎవరైనా మరణించారా? ఇల్లు మారారా? అడ్రెస్స్ మార్పులు ఏమైనా ఉన్నాయా? అని వివరాలు సేకరించాలని అన్నారు. కొత్త ఓటు నమోదు చేసుకునే వారికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని, కొత్త ఓటర్ నమోదుకు సంబందించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించాలని అన్నారు. డూప్లికేట్, షిఫ్టింగ్, మరణించిన ఓట్లలో చాలా జాగ్రత్త వ్యవహారించాలని అన్ని ధ్రువ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ సర్వేని చాలా జాగ్రత్తగా చేయాలని, ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని అన్నారు. ఈ సమ్మరీ రివిషన్లో ఏదైనా తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ బాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## సంస్కృతి వర్సిటీలో స్వచ్ఛత పక్షోత్సవాలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్వచ్ఛతా పఖ్వాడాను ప్రోత్సహించేందుకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మంగళవారం సెల్ఫీ బూత్‌ను ప్రారంభించి పరిశుభ్రత, సుస్థిరతను అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని వర్సిటీ ఉపకళపతి జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి నిర్వహించారు. వ్యక్తిగత, ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా భావితరాలకు పర్యావరణాన్ని పరిరక్షించడంలో కూడా పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా "ఈ సెల్ఫీ బూత్ ను ఏర్పాటు చేసి పరిశుభ్రత పట్ల అందరికీ రిమైండర్‌గా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ దక్షిణామూర్తి శర్మ, ఎన్.ఎస్.ఎస్ సెల్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.ఎ.చందూలాల్, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 5 ప్రోగ్రాం ఆఫీసర్, ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డా.ఎస్.వైష్ణవి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2



ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కనపాలకుమార్, వనిత, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆమె బృందం, విభిన్న విభాగాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## కొండూరులో ఎమ్మెల్యే పాశం సునీల్‌కు ఘన సన్మానం

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండలంలోని బాలిరెడ్డి పాలెం, అందలమాల, కొండూరు గ్రామాలలో మంగళవారం వాకాడు మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధురెడ్డి ఆధ్వర్యంలో గూడూరు సభ్యులు పాశం సునీల్ కుమార్‌తో విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. బాలిరెడ్డి పాలెం గ్రామం నుండి కొండూరు వరకు మహిళలు నీరజనాలతో ఘనంగా పలికారు, పలుచోట్ల బాణా సంచా వేడుకలతో పలువురు నాయకులు భారీ క్రేన్ ద్వారా సునీల్ కు గజపూలమాలతో సత్కరించారు, ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధితో పలు గ్రామాలు అభివృద్ధి చేయనున్నారు, అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు, 2025 మార్చి నుండి పేద బడుగు బలహీన వర్గాలకు 18 అంకణాలతోపాటు, నాలుగు లక్షల రూపాయలు తో పక్కా గృహ నిర్మాణం చేపడుతామన్నారు.కూటమి ప్రభుత్వంలో పేదలు అభివృద్ధికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నారన్నారు. మండల టిడిపి కన్వీనర్ మధురెడ్డి నాయకత్వంలో మండలాన్ని ఒక మోడల్ మండలంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు, ప్రజలకు శాశ్వతమైన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. తుపిలిపాలెం సముద్ర తీరాన టూరిజం పరంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల వరదలకు సంభవించి బాలిరెడ్డిపాలెం వద్ద పొర్లు కట్ట తెగిపోయిన విషయంలో ప్రభుత్వం త్వరలో శాశ్వతమైన కట్ట పనులు చేపట్టడం జరుగుతుందని సునీల్ కుమార్ తెలిపారు,అదేవిధంగా బాలి రెడ్డి పాలెం గ్రామంలో ఉన్న స్వర్ణముఖి నదిపై హై లెవెల్ వంతెన నిర్మించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడుతానని ఈ ప్రాంత ప్రజలకు సునీల్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ విజయోత్సవ ర్యాలీలో టిడిపి కన్వీనర్ మధు రెడ్డి, ప్రధాన కార్యదర్శి, నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో మనోహర్ గౌడు, ఆర్ అండ్ బి డి ఈ కృష్ణబాబు వైద్య బృందం, శాఖల అధికారులు, దువ్వూరు జనార్దన్ రెడ్డి, రౌతు శివకుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ప్రమీల,తీపల పూడి రమణయ్య, దయాకర్,కవిత, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, తిరుమూరు శ్రీనివాసరెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా విలేజ్ హెల్త్ క్లీన్ సెంటర్ ను ప్రారంభించారు, అదేవిధంగా తూపిలి పాలెం గ్రామం నుంచి శ్రీసిటీ వరకు వెళ్లే బస్సును ప్రారంభించారు.





## పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం: సీడీపీవో శాంతిదుర్గ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ తెలిపారు. తొట్టంబేడు మండలం రామచంద్రాపురం అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాంతిదుర్గ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి యేటా పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాలు పంపిణీ చేసే పౌష్టికహారాన్ని గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారన్నారు. గర్భవతులు, బాలింతలకు రక్తహీనత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల బరువు తగ్గకుండా చూడాలన్నారు. గర్భవతులుగా ఉన్న సమయంలో వైద్యులు సూచనలు పాటిస్తూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు విటమినులు బాగా ఉండే ఆహారం తీసుకోవాలని సీడీపీవో శాంతిదుర్గ సూచించారు. పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటే మంచి సమాజం నిర్మాణం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. గర్భవతులు, బాలింతలు తమ ఆరోగ్య సలహాల కోసం వైద్య సిబ్బందితో పాటు అంగన్ వాడీ సిబ్బందిని కూడా సంప్రదించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఐసీడీఎస్ పని చేస్తోందని శాంతిదుర్గ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజరు రాజేశ్వరి, అంగన్ వాడీ కార్యకర్తలు రామచంద్రాపురం అంగనవాడి టీచర్ సురేఖ, మునిలక్ష్మి, కౌసల్య, అర్చన, అంగన్ వాడీ సహాయకురాలు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రాస్‌లో చిరుదాన్యాలు, సేంద్రియ ఉత్పత్తుల మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో అన్నమయ్య సర్కిల్ సమీపంలోనున్న దాస్ ప్రధాన కార్యాలయంలో ఈనెల 4,5,6 తేదీల్లో మూడు రోజుల పాటు చిరుధాన్యాల ఉత్పత్తులు, సేంద్రియ ఉత్పత్తుల మేళా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త టి.రాముకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చిరుధాన్యాల ఉత్పత్తిదారులు, సేంద్రియ ఉత్పత్తిదారులు వారి ఉత్పత్తులను ఈ మేళాలో ప్రదర్శించి అమ్ముకోవచ్చని తెలిపారు. మేళాలో ఉత్పత్తులను అమ్మదలిచిన వారు 8985090085ను సంప్రదించాలని కోరారు. మూడు రోజుల పాటు ప్రదర్శించే ఈ చిరుధాన్యాలు, సేంద్రియ ఉత్పత్తుల మేళాను తిరుపతి, పరిసర ప్రాంతాల ప్రజలు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేసిన విద్యాధికారి




**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతి పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను, మందుల దుకాణాలను చిత్తూరు జిల్లా కలెక్టరు మరియు జిలా వైద్య అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేసినట్టు వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కేంద్రాలకు నోటీసులు జారీ చేసినట్టు వైద్యాధికారి తెలిపారు. తనిఖీల సందర్భంగా కేంద్ర నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు వివరించారు.ప్రథమ చికిత్స నిర్వాహకులకు క్లినిక్ నిర్వాపకులు డాక్టర్ అని పదం వాడరాదు. ఇన్జెక్షన్లు, సెల్లిన్లు, నెబులైజర్లు, ఇనేపేషంట్ బెడ్స్ ఉంచకుడదు అని,రక్త పరీక్షలు, ఎక్స్ రేలు, ఫిజియోథెరఫి సెవలు అనుమతి లేనిదే చేయరాదు అన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం గళ్ళ పరిక్షలు చేయరాదని, మందుల చీటీ మీద మందులు రాయరాదు.మందుల షాపులనందు క్లినిక్ నిర్వహంచరాదు. స్టెరాయిడ్, మత్తు మందులు, హార్మోనల్ మందులు వాడరాదు. పాముకాటు, తేలుకాటు, పైల్స్, ఫిస్టులా, ఫిషర్, ఎయిడ్స్, క్షయ, చర్మ సంబంద సమస్యలు గుండెపోటు, పక్షవాతం మొదలగు వాటిపైన మోసపూరిత ప్రకటనలు చేయించరాదని,గర్భవతులు, బాలింతలకు, పిల్లలు ఎటువంటి వైద్య సేవలను చేయరాదు. ముఖ్యంగా కాన్పు, అబార్షన్, గర్భస్థ జన్యుసంబంద వైద్య సేవలను చేయరాదు అన్నారు. నిబంధనలను పాటించకుండా ఎవరైనా వైద్య సేవలను అందిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య అధికారి తెలిపారని అన్నారు. తనిఖీ లలో శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ లతీఫ్ ఖాన్, సూపర్వైజర్ కోదండపాణి పాల్గొన్నారు.

## వేరుశనగకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు

**గంగవరం, మేజర్ న్యూస్:** వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు ఇవ్వడానికి బుధవారం నుండి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి హేమలత ఓ ప్రకటనలో పేర్కొన్నారు.గంగవరం మండల రైతులకు తెలియజేయడం ఏమనగా ప్రస్తుతం ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి వేరుశనగ వేయకుండా మెట్ట భూమిని ఖాళీగా పెట్టుకుని, వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు వేయాలనుకునే రైతులకు ఉలవ విత్తనాలు 80% సబ్సిడీ ద్వారా ఇవ్వడానికి మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో కలిపి మొత్తం: 250 క్వింటాలు ఉలవ విత్తనాలు సిద్దంగా ఉన్నాయి. ఒక క్వింటాలు పూర్తి ధర: 8700/- సబ్సిడీ (80%): 6960/- రైతు వాటా: 1740/- వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు వేయదలచిన రైతులు మీ సంబందిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించగలరని ఆమె తెలిపారు.

## ఎంమ్మెల్యే విజయ్య శ్రీ కుమారుడి జన్మదిన వేడుకలు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే డాక్టర్ విజయ శ్రీ కుమారుదు పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న టిడిపి లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ విజయ శ్రీ కుమారుడు అభినయ్ పుట్టిన రోజు వేడుకలు స్థానిక నెలవల సుబ్రమణ్యం కళ్యాణ మంటపం జరగగా పనబాక గంగరాజు హాజరైనారు. నాయుకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో హాజరు అయ్యారు.

## ఘనంగా వీరభద్ర స్వామి జయంతి వేడుకలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని వీరభద్ర స్వామి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు



రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ల ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. వీరభద్ర స్వామి జయంతిని పురస్కరించుకొని ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి జమీందారు వంశీయుడు రాజా రమేష్ రాయల్, డాక్టర్ శివకుమార్, టానాధార్ ,నాగరాజు, మఠం శివయ్య, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## విజిలెన్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా డాక్టర్ షీలా లోకనాథన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అవినీతి నిరోధక విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్‌గా డాక్టర్ షీలా లోకనాథన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం సామ్ ప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతి రహిత సమాజం, మహిళా సాధికారత కోసం వ్యూహాత్మక కార్యక్రమాలతో రాష్ట్ర వైస్ చైర్మన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అవినీతి నిరోధక విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం సామ్ ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ బలోపేతం కోసం సమాజ సంక్షేమంతో పాటు మహిళల అభ్యున్నతకి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.



## ఫ్రైడే-డ్రైడే నిర్వహణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వైద్యాధికారిని డాక్టర్ జి పూజా ఆధ్వర్యంలో ఫీల్డ్ సూపర్ వైజరీ సిబ్బంది ఏఎన్ఎం,ఆశకార్యకర్తలు ప్రతి ఇల్లు ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించడం అయినది, ప్రతి వీధిలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించి బజారు వీధి శివాలయం వీధి, పుల్లూరి పాలెం, నేతాజీ నగర్,సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించడం అయినది, దోమల వల్ల వచ్చే వ్యాధులు నియంత్రణ మార్గాలు, దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయడం , ఫ్రైడే డ్రై డే, నీరు నిలువ లేకుండా చేయటం, ఈ విషయాలపై అవగాహన కల్పించడం అయినది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ బహుద్దీన్,ఏ.యన్.మం లు రుక్మిణి వై లత, యం.యల్.హెచ్.పి మమత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో సంఘ వ్యతిరేక కార్యక్రమాలు నిషేధం

**- డీఎస్పీ నరసింహమూర్తి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలకు తప్పనిసరిగా తీసుకోవాలని. సంబంధిత ప్రాంత ప్రజలు వీధులలో రోడ్డుకి అడ్డంగా మండపాలు నిర్మించకూడదు. ఒక పక్కకు రాకపోకలకు ఏర్పాటు చేసుకోవాలి. వినాయక పండగ సందర్భంగా మండపాలు దగ్గర సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండగ జరుపుకోవాలని కోరారు.

## పేద మహిళకు ఆర్థిక చేయూత



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలో శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడుపుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రకాశం జిల్లాకు చెందిన ఒంటరి మహిళ లక్ష్మీ భారతికి రామిరెడ్డి మధు కిరణ్ రెడ్డి వారి సోదరి లావణ్యల ఆర్థిక సౌజన్యంతో 10వేల రూపాయలను గ్రామీణ వైద్యులు డాక్టర్ దీవి శ్రీనివాస్,సుగుణ దంపతులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా డాక్టర్ దీవి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటి యజమానిని కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలు కావడంతో విషయాన్ని తమకు తెలియజేయడంతో శ్రీ సీతారామ థార్మిక సేవా సంస్థను సంప్రదించామని, అక్క తమ్ముళ్లయిన దాతలు మధు కిరణ్ రెడ్డి,లావణ్యలు స్పందించి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయండి

**- విద్యుత్ శాఖ ఏడిఈ జ్ఞానేశ్వర్**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు, గృహ వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తా మని చిత్తూరు రూరల్ ఏడిఈ జ్ఞానే శ్వర్ అన్నారు. మంగళవారం పెనుమూరు మండలం మఠం పల్లి విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ తులసీ ప్రసాద్ అధ్యక్షతన రైతులు, వినియోగదారులతో అవగాహన సమావేశం జరిగింది.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను దాదాపుగా పరిష్కారం చూపామనిపరిష్కారం కు వీలుకని వాటిని ఉన్నంతధికారులకు నివేదించమన్నారు. వ్యవసాయ సర్వీసులకు దరఖాస్తు చేసుకొన్న వారికి సీనియర్టీ ప్రకారం సర్వీసులు మంజూరు చేస్తున్నామన్నారు, ఈ సమావేశం పలువురు 15 సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు రాగ 5 సమస్య లను అక్కడికక్కడే పరిష్కారం చూపి, మిగిలిన వాటిని ఉన్నతధికారులకు నివేదించారు. ఈ కార్యక్రమం లో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# ఎవరు నాన్ లోకల్... ఉపాధి చూపుతూ అండగా ఉన్నోళ్లా!

**- ఒక్కరే ఎమ్మెల్యే .. మండిపడ్డ పార్టీ శ్రేణులు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** దశాబ్దాలుగా ఇక్కడే స్థిరపడి... పారిశ్రామిక వేత్తలుగా పది మందికి ఉపాధి చూపుతున్న వాళ్లు నాన్ లోకల్.... వీరు మాత్రం రావడం సహజ సంపదను కొల్లగొట్టుని వెళితుంటే లోకల్ అవుతారా అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు దుమ్మెత్తి పోశాయి. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ నాయకులు ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ వాఖ్యలపై మండి పడ్డారు. నాన్ లోకల్ అంటూ ఎన్నికల్లో బొక్క బోర్లా పడినా ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. మూడు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉన్న తెలంగాణ ప్రాంతం నుంచి వ్యాపార నిమిత్తం ఇక్కడకు వచ్చి స్థిరపడి పోయిన వ్యక్తులను విమర్శించడం సిగ్గు చేటన్నారు. పది మందికి ఉపాధి చూపుతూ అందరిలో ఒకరుగా మారి పోయినా ఇంకా విమర్శలు ఏమిటన్నారు. ప్రజలు కర్ర కాల్చి వాతలు పెట్టినా ఇంకా అరుపులు ఎందుకన్నారు. మీలాగా ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి సహజ వనరులను దోచుకుని వెళ్లేదని ఇక్కడే వ్యాపారాలు నిర్వహించుకుంటూ పది మందికి ఉపాది చూపుతున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశమంతా ఒక్కటేనని మీ రాజ్యాంగం ఏదైనా ఉంటే మడిచి పెట్టు కోవాలని విమర్శించారు. ప్రజలు మమ్మల్ని ఆదిరస్తుంటే ఇంకా ఈ నాన్ లోకల్ ఏడుపులు ఎందుకని ప్రతిపక్ష హెూదా కూడ దక్కని మీరు ఇక ఆరోపణలు మాని ప్రజల అభిమానం పొందే ప్రయత్నాలు చేయాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలుకే ఏమి దో,చుకుంటున్నామని బీద అరుపులు అరుస్తున్నారని గత పప్రభుత్వం నుంచి సాగుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు వనరులు అన్ని అనుమతులతో ఇప్పటికీ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మీ నాయకుల్లా ప్రభుత్వ వనరులు కొల్లగొట్టి స్థానికుల పొట్టగొట్టి దోచుకున్నది మరిచారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎటువంటి అధికార కేంద్రాలు లేవని తమకంతా ఒక్కరే ఎంఎల్ఏ అని పేర్కొన్నారు. తెలుగు యువత ఆద్వర్యంలోనూ విలేకరుల సమావేశం నిర్వహించి వైసిపి నాయకుల వైఖరిని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పట్టాభిరెడ్డి, బిల్లు చెంచురామయ్య, భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, రహీం, మల్లిఖార్జున్‌రెడ్డి, శివకుమార్, ఇశ్రాయిల్‌కుమార్, రాజేంద్ర, నరసింహులు, రవీంద్రరెడ్డి, ప్రణీత్‌యాద్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్మశానంపై రియల్ ఎస్టేట్ కబ్జాను అరికట్టాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీలోని 21 వ వార్డు చెర్లోపల్లి ఆదిఆంధ్రవాడ శాంతినగర్‌లో శ్మశానం కబ్జాపై రియల్ ఎస్టేట్ పారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఆర్ వెంకటేశు దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ గత రెండు వందల సంవత్సరాలుగా చెర్లోపల్లి ఆదిఆంధ్రవాడ తూర్పు భాగంలో ఏర్పాటు చేసుకొని ఆ గ్రామంలో చనిపోయిన వారిని ఆ స్మశానంలో అంత్యక్రియలు చేసేవారు ఇప్పుడు ఆ స్మశానాన్ని కొంతమంది రియల్ ఎస్టేట్



వ్యాపారులు వారి లాభాల కోసం ఆ స్మశానంపైన రోడ్డు వేయడం సరైన పద్ధతి కాదని వారు ఆరోపించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ప్రకారం దళితవాడలకు గిరిజనులకు ఆది ఆంధ్ర వాడలకు రెండు ఎకరాలు కేటాయించాలని ఆ రోజుల్లోనే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి పోరాటం ఫలితంగా ఆ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఆ చట్టాన్ని ఇక్కడున్న అధికారులు తుంగలో తొక్కి తూట్లు పొడుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెర్లోపల్లి ఆది ఆంధ్ర వాడకు స్మశానం రికార్డులు ఎక్కించి హద్దులు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలను అరికట్టి ఆ స్మశానని కాపాడి వారికి న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం పుత్తూరు తాసిల్దార్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం సమర్పించారు. ఆయన స్పందించి ఆ స్మశానాన్ని సర్వే చేసి ఆది ఆంధ్ర వాడకు న్యాయం చేస్తామని మౌనికోస్తులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగభూషణం, పి మాతయ్య, పి వెంకటేష్, బి హరి, పి సుధా తదితరులు పాల్గొన్నారు.

## 'చెవిరెడ్డి' ఉదారత.. ఫ్లెక్సీ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబాలకు రూ.2 లక్షలు

**- సమాచారం తెలియగానే ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి**

**- గాయపడ్డ వ్యక్తికి 50 వేలు సాయం చేస్తానని ప్రకటన**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా పరుగెత్తుకుని వచ్చే చెవిరెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలకు ఫ్లెక్సీ కడుతూ విద్యుత్తు షాక్ కు గురై మరణించిన ఆ కుటుంబానికి రెండు లక్షలు, గాయపడిన వ్యక్తి వైద్య ఖర్చులకు రూ.50వేలు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. ఫ్లెక్సీలు కడుతూ జరిగిన ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ధైర్యం చెబుతూ గాయపడ్డ వ్యక్తిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీతో సంబంధం లేకుండా ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి వచ్చిన చెవిరెడ్డి ఆర్థిక సాయం కూడా ప్రకటించి తన ఉదారతను చాటుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీలో జనసేనా పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడానికి సోమవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా ప్రమాద వసాత్తు 11కేవీ విద్యుత్తు తీగలు తగిలి విద్యుత్తు షాక్ కు గురయ్యారు. ఈ ఘటనలో గోపీ అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మధురాయల్ కు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి హుటాహుటిన రుయా ఆసుపత్రికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం రూ.50వేలు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రమాదంలో మరణించిన గోపీ కుటుంబానికి రెండు లక్షలు ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. ఫ్లెక్సీల ఏర్పాటు చేయడం వల్ల ఒక వ్యక్తి మృతి చెందడం, మరొకరు గాయపడటం పట్ల తీవ్ర ఆవేదనకు గురైన చెవిరెడ్డి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## భాద్రపద పౌర్ణమి పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక ద్రౌపతి ధర్మరాజుల దేవాలయంలో మండల సమావేశం జరిగినది. సమావేశంలో ఓంకార నామాలు ప్రారంభంతో ప్రార్ధన శ్లోకాలు పరిచయాలు తరువాత ఆగస్టు నెలలో చేసిన కార్యక్రమాల గురించి తెలియజేసుకొని సెప్టెంబర్ నెలలో చేయవలసిన కార్యక్రమాలు గురించి ఏకాదశి రోజు గ్రామ నగర సంకీర్తనలు చేయవలెనని భాద్రపద పౌర్ణమి సందర్భంగా సామూహికంగా హారతులు కార్యక్రమాన్ని చేయాలని హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని, గ్రామాల్లోకి మతమార్పిడి చేయడానికి వచ్చిన క్రిష్టియన్స్ ని, తిరిగి పంపించే విధంగా అందరికీ అవగాహన కలిగిస్తూ, ఇప్పటికే మతం మారిండేవారిని గుర్తించి వారిని తిరిగి హిందూ ధర్మం లో కి ప్రత్యేక పూజ ద్వారా తీసుకోవాలని తెలియ చేయడమైనది. ఈ నెల 13వ తేదీ మండల కమిటీలకు కార్వేటినగరం ఖండ, పెనుమూరు ఖండ, చిత్తూరు ఖండ కలిపి కలవగుంట ఈశ్వరి దేవాలయంలో హిందూ ధర్మ జాగరణ సమితి దేశం ప్రముఖు చే శ్రీ శ్యామ్ కుమార్ ఉపదేశిస్తారు. సమావేశమునకు అందరూ హాజరుకావాలని తెలియజేస్తూ జయ కారాలు శాంతి మంత్రము చే ముగిచినది. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రాజశేఖర్, యువరాజు, వాసుదేవ రెడ్డి, సుకుమార్ రాజు సుమన్. శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నాగమల్లి కృష్ణమూర్తి వర్ధంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సరస్వతి భాయ్ ఉన్నత పాఠశాలలో పిల్లారి దుర్గాప్రసాద్ భవనంలో నాగమల్లి రాజశేఖర్ పిలుపు మేరకు జరిగిన వారి తండ్రి నాగమల్లి కృష్ణమూర్తి పదో వర్ధంతి సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనంపాటి చలపతి, కొత్వాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంట సాగు చేయండి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఈ ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట సాగు తగ్గినందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఇందులో భాగంగా మంగళవారం రాజుపల్లి రైతు సేవ కేంద్రంలో 80శాతం ప్రభుత్వ రాయితీతో రైతులకు ఉలవ విత్తనాలు పంపిణి చేశారు. వేరుశెనగ వేయని రైతులందరూ రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు చెల్లించి ప్రత్యామ్నాయ పంట సాగు కొరకు ఉలవలు తీసుకోవాలన్నారు. తెలియజేయడమైనది. ఈ నెల ఉలవలు విత్తుకోవటానికి అనుకూలంగా వున్నందున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, సుబ్రమణ్యం, రైతులు మరియు రైతు సేవా కేంద్రం ఇంచార్జ్ బాలాజీ, విఎస్ఏ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహారోత్సవాలు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు అర్బన్ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈనెల 30 వరకు పౌష్టికారోత్సవాలు నిర్వహించాలని అర్బన్ సిడిపిఓ మహబూబ్ తెలిపారు. ఇందులో భాగంగా జనార్దన్ రెడ్డి కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్లో బాలింతలకు, గర్భవతులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌష్టికాహారం యొక్క విశిష్టతను తెలియజేశారు.



# కిడ్నీ వ్యాధి గ్రస్తుడికి రూ.10వేల పెన్షన్

## - తెలుగుదేశం నేత రెడ్డివారి గురవారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మన్న సముద్రం గ్రామంలో నూతనంగా కిడ్నీ వ్యాధి గ్రస్తుడై డయాలసిస్ పేషెంట్ అయిన వెంకటరామయ్యకి నెలకి పెన్షన్ పదివేల రూపాయలను మంజూరు సంబంధించిన పత్రాన్ని వెంకట్రామయ్యకు నాయకులు అధికారులతో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి అందించారు. ఆ సందర్భంగా రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగింది. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఈ మూడు నెలలు కాలంలో పెన్షన్లకు పదివేల కోట్ల రూపాయలని ఖర్చు చేసిన ఘనత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది అన్నారు. మీ ఇళ్లల్లో ఒక పెద్ద బిడ్డగా మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటున్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి అందజేస్తూ మరి కొత్త పింఛను గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుడైన వెంకటరామయ్యకు అందించడం శుభ పరిణామం అర్హులైన వారు అందరికీ కూడా కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈరోజు దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో 65 లక్షల కుటుంబాలకు సామాజిక పింఛన్లు నెలకి 2,700 కోట్లు రూపాయలను సంక్షేమానికి అందిస్తున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడుది అన్నారు వారి కుటుంబానికి చంద్రబాబు నాయుడు ద్వారా ఇంత పెద్ద ఎత్తున మేలు జరగడంతో ఆ కుటుంబ పెద్దలు వారి కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేసి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సదా సంకనాయుడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివ శంకర్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు నారాయణ శెట్టి వెంకటేష్ తులసి మోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకుడు సుబ్రహ్మణ్యం యాదవ్, అధికారులు వీఆర్వో సచివాలయం సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.

## ఈ రేషన్ డీలర్ మాకువద్దు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని చిట్టిరెడ్డి పల్లెలోని 12 నెంబర్ రేషన్ డీలర్ మాకు వద్దని తాహశిల్దార్ హనుమంతు నాయక్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు, ప్రస్తుతం ఉన్న స్టోర్ డీలర్ సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయలేదని తూకాలు సైతం సక్రమంగా ఇవ్వలేదని కార్డుదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఇప్పటికి పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారుల స్పందన లేదని ఆవేదన చెందారు. రేషన్ డీలర్ ను మార్చాలని గత వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు వినతి చేసిన రేషన్ డీలర్ వైసీపీకి చెందినవారు కావడంతో మా ఫిర్యాదులన్నీ రెవెన్యూ అధికారులు చెత్తబుట్టలోకు పడేసారే తప్ప అన్యాయం చేయలేదు అన్నారు ఇప్పుడైనా టిడిపి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందా అని వినతులు చేసిన స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని. పాత రేషన్ డీలరే అయితే గ్రామంలో ఉన్న 100 ఇండ్లు రేషన్ తీసుకోకుండా బహిష్కరిస్తామని తహశిల్దార్ కు విన్నవించారు. బ్యాంకు మేనేజర్గా విధులు నిర్వహించిన కుటుంబం వ్యక్తికి రేషన్ డీలర్గా బాధ్యతలు కల్పించడం ఏంటని ప్రశ్నించారు గత వైసిపి ప్రభుత్వంలో బ్యాంక్‌లో విధులు నిర్వహిస్తున్న వైసీపీకి అనుకూలమైన వ్యక్తి కావడంతో వారికే రేషన్ దుకాణం కట్టబెట్టారు ఇప్పుడు కూడా వారికి ఇవ్వడం సోచనీయమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనైనా సామాన్యులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ రేషన్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# చౌకబారు విమర్శలు మానుకో మురళీధర్

### ప్రజా మద్దతు లేని నువ్వా.. మా ఎమ్మెల్యే పాశింను విమర్శించేది
### : గణపర్తి కిషోర్ నాయుడు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** దొడ్డి దారిలో సంపాదించిన పదవితో పైశాచిక ఆనందం పొందుతూ,ప్రజా మద్దతుతో గెలుపొందిన పేదల పక్షపాతి,ప్రజా నాయకుడు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను విమర్శించే స్థాయి నీది కాదని ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ ను ఉద్దేశించి తెలుగు దేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఘాటైన విమర్శలు చేశారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త,తెలుగు దేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ లపై చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవని ఖండించారు. శనివారం ఆ పార్టీ చిట్టమూరు మండల కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మేరుగ మురళీధర్ వ్యాఖ్యలపై తీవ్ర పదజాలంతో విమర్శించారు.మైకు దొరికింది కదా అని అవాకులు, చవాకులు మాట్లాడితే ఊరుకోమని మెట్టులో 700 కోట్ల రూపాయలు విలువైన ఇసుక దోపిడీ గుర్తైందని సొంత నాయకులు విమర్శలు చేస్తే అవమానాలకు గురి చేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. వర్షాలు, వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకానీకానికి అడుగడుగునా అండగా నిలచి, సేవలందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేసే మీరు ఐదేళ్లలో ఏం చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేసి,ప్రజా పాలనకు పునరంకితమై పనిచేస్తున్న పాశిం సునీల్ కుమార్ పై విమర్శలు తగదన్నారు.ప్రజాక్షేత్రంలో క్షేత్ర స్థాయిలో పనిచేసి,పార్టీ విజయానికి కృషి చేసిన గంగా ప్రసాద్ ఏనాడు ప్రత్యక్ష రాజకీయాల జోలికి వెళ్లలేదన్న విషయాన్ని మేరుగ గుర్తుంచుకోవాలన్న కిషోర్ నాయుడు తెలంగాణ రాజకీయ నాయకులంటూ పరోక్షంగా గంగా ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలకు దీటు గా సమాధానం ఇచ్చారు.నాలుగు నియోజకవర్గాలను ఒంటిచేత్తో గెలిపించుకుని చంద్రబాబుకు కానుకగా ఇచ్చారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి సూచనలు,సలహాలు ఇస్తే స్వీకరిస్తామని,చౌకబారు విమర్శలు మాని హుందా రాజకీయాలు చేయాలని కిషోర్ నాయుడు హితువు పలికారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుంపర్ల చిన్నారావు,కామిరెడ్డి సునీల్ రెడ్డి,దువ్వూరు సాయి మౌలి రెడ్డి,బసివిరెడ్డి కృష్ణారెడ్డి, ఆరూరు గిరిబాబు నాయుడు, ఎస్.కె రషీద్,ఎల్లసిరినాగార్జున కాపులూరు చెంచురామయ్య ఆచారి, దొడ్డగ వెంకట రమణయ్య, కల్లూరు మణి పలువురు పాల్గొన్నారు.

# వీ.కోటలో ఇరువర్గాల ఘర్షణ.... న్యూస్ కవరేజ్‌కి వెళ్ళిన సూర్య పాత్రికేయునిపై దాడి

## కేసు నమోదు చేసిన డీఎస్పీ ప్రభాకర్

**వీ.కోట, మేజర్‌న్యూస్:** వీ.కోట పట్టణంలో వీధుల్లో పిల్లలు ఆడుకుంటున్న క్రికెట్ కారణంగా ఓ దంపతులకు వారు ఆడుతున్న బాలు తగలడంతో పట్టణంలో సోమవారం ఓ భారీ యుద్ధ వాతావరణం తలపించే విధంగా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఇరువర్గాల ఘర్షణతో ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లడంతో పాటు మీరు వర్గాలకు చెందిన అనేకమంది గాయాలపాలై ఆసుపత్రిలో





చికిత్స పొందుతున్నారు. ఈ ఘర్షణను కవర్ చేయడానికి వెళ్లిన నేటి దినపత్రిక సూర్య పాత్రికేయుపై ఓ ముస్లిం వర్గం తీవ్రంగా దాడి చేయడంతో ఆ పాత్రికేయుడు ప్రస్తుతం వీ.కోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి వీకోట మండల కేంద్రంలోని కాజీపేటలో కొంతమంది పిల్లలు క్రికెట్ ఆటలు ఆడుతుండగా వారు కొట్టిన బంతి ఆ దారి గుండా వెళ్తున్న ఓ దంపతులకు తగలడంతో ఆ దంపతులు వారిని దూషించడం జరిగింది. దీంతో వీధిలో ఆడుకుంటున్న పిల్లలు వారి తల్లి దండ్రులకు చెప్పడం వారు పిల్లలను దూషించిన వారిపై చేయి చేసుకోవడం జరిగింది. పిల్లల తల్లిదండ్రుల దాడిలో గాయపడిన వారు కూడా వారి సమీపంలో ఉన్న బంధువులకు మిత్రులకు చెప్పడంతో ఇరువర్గాల మధ్య హెూరాహెూరీగా ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణ కాస్త మత ఘర్షణగా మారడంతో పలమనేర్ డి.ఎస్.పి ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చదరగొట్టేందుకు ప్రయత్నించారు అలాగే పోలీసుల ప్రయత్నంలో ఓవర్గం చివరకు పోలీసులపై రాళ్లు రువడంతో ఇరువర్గాలను శాంతింప చేస్తున్న పలమనేర్ డీఎస్పీ ప్రభాకర్‌కు తలపై తీవ్ర గాయమైంది. అలాగే ఇరు వర్గాల ఘర్షణ మితిమీరి పోవడంతో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు ప్రత్యేక బోలగాలు సైతం వీకోటకు చేరుకొని ఘర్షణకు పాల్ప దుతున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఘర్షణ పాల్పడిన వారిని అదుపు లోకి తీసుకోవడంతో వీరు వర్గాలకు సంబంధించిన మద్దతుదారులు రోడ్లపై గుమిగూడారు. దీంతో సోమవారం రాత్రి పోలీస్ టికెటింగ్ కూడా ఏర్పాటు చేశారు. పోలీస్ పికెటింగ్ అలాగే గుమి గూడిన ఘర్షణ దారులను కవర్ చేసేందుకు వెళ్లిన నేటి దినపత్రిక మండల ప్రతినిధి సురేంద్రపై ఘర్షణకు పాల్పడిన ఓ ముస్లిం వర్గం రాడ్లతో దాడి చేసి తీవ్ర గాయాలకు గురి చేశారు. అలాగే సురేంద్రకు అడ్డుగా వచ్చిన మరో విలేకరి గిరి అనే మీడియా



ప్రతినిధిపై సైతం దౌర్జ న్యానికి ప్రయత్నించంగా అతను అక్కడి నుంచి పరుగులు తీశాడు. కాగా ఆ దాడిలో సూర్య ప్రతినిధికి తలపై తీవ్ర గాయాలు తోపాటు కుడి చెయ్యిని విడిచి వేయడంతో చెయ్యి తీవ్రంగా ఫ్రాక్చర్ అయింది . అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన ద్వారా వీ.కోట మండలం ఉలిక్కిపడింది. పాత్రికేయుని పైన కూడా దాడి జరగడంతో మీడియా ప్రతినిధులు పాత్రిక దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టకూడదని తక్షణం దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఇరుగువర్గాలతో సంప్రదించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడానికి వీ.కోటకు వచ్చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలును నేటి దినపత్రిక సూర్య రీజనల్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ మేనేజర్ సురేష్ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, నేటి దినపత్రిక సూర్య బ్యూరో చీఫ్ లక్ష్మీపతి కలిసి తమ పాత్రికేయుడు సురేంద్రపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో తక్షణ స్పందించిన కలెక్టర్ ఎస్పీలు డిఎస్పి ద్వారా కేసు నమోదు చేయించారు.

# చవితి వేడుకలకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు : కమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో గణేష్ మండప నిర్వాహకులకు అన్ని అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా లభిస్తాయని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. మంగళవారం ఇందిరామైదానంలోని ఉత్సవ కమిటీ కార్యాలయంలో గణేష్ మండప నిర్వాహకులకు నిమ్మజన మహెూత్స వానికి చేయాల్సిన ఏర్పాట్లు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఫైర్ శాలలకు సంబంధించిన దరఖాస్తులను కమిషనర్ అందజేశారు. ఈ



సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వినాయక చవిత పండును వేడుకగా ప్రశాంతంగా నిర్వహించుకుందామన్నారు. ఇందుకు నగర పాలక సంస్థ పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. మండప నిర్వాహకులు అందరూ పర్యావరణహితమైన మట్టితో చేసిన వినాయకుని ప్రతిష్టించాలని తెలిపారు. పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఫైర్ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను ఒకే చోట కూర్చుని అనుమతులు ఇచ్చేలా సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు పొందవచ్చ న్నారు. క్రమశిక్షనతో పండుగను చేసుకోవాలని, ఇందు కోసం ఉత్సవ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో పండుగను భక్తిపూరితంగా నిర్వహించుకుందామని, సినిమా పాటలు రికార్డు డ్యాన్సులు, మత్త పదార్థాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యుత్ శాఖ డీఈ వాసురెడ్డి, ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాంగాటి గోపాల్ రెడ్డి, మునికృష్ణ, వెంకటేష్, కరాటే శ్రీనివాస్, గోపినాథ్, ఆకుల సతీష్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్లు దర్శనానికి తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు విచ్చేశారు. వారికి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దీపారాధన సేవలో పాల్గొన్నారు. శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ టెంపుల్ సూపర్డెంట్ అండ్ సీఎస్ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జీవకారుణ్య సంఘానికి చెందిన స్థలాన్ని సేవ కార్యక్రమాలకు వినియోగిస్తాం

## చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక మహావీర్ బ్రిడ్జి వర్ధ రైల్వే స్టేషన్ పక్కన గల జీవకారుణ్య సంఘానికి చెందిన స్థలంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. మంగళవారం సంబంధిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎండోమెంట్స్కు చెందిన ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని సమస్యలు ఉన్నాయని స్థానికులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తన సొంత నిధులతో ఆ స్థలంలో ఉన్న ముళ్ళకంపలను శుద్ధి చేయడం జరిగింద న్నారు. ప్రస్తుతం అధికారులతో సంప్రదించి త్వరలోనే పెద్ద ఎత్తున అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద ప్రజలకు జీవనోపాధి కల్పించే కార్యక్రమం చేపడతామన్నారు. ఈ స్థలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఈవో తిమ్మా రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116